# NSS & NCC - FIRST AID TRAINING (2021 - 2022)

## ప్రథమ చికిత్సలో శిక్షణ



ప్రథమ చికిత్సపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**చార్మినార్, మే 12(ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ధన్వంతరి చారిటీ ట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రథమ చికిత్సా విధానంపై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు 60 మంది వలంటీర్లు, విద్యార్థులు హాజరయ్యారు. వీరు ప్రథమ చికిత్స విధానం, అత్యవసర, ఆపద సమయంలో, ప్రమాదాలు సంభవించినప్పుడు, బాధితులకు రక్తస్రావం జరిగినప్పుడు, వడదెబ్బ తగిలినప్పుడు, ఎముకలు విరిగిన సమయంలో ప్రథమచికిత్స ఎలా చేయాలి, ప్రాణ నష్టం ఎలా తగ్గించాలనే విషయాలపై శిక్షణ పొందారు. ట్రస్టుకి చెందిన నిష్ణాతులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ...

... వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా, డా.రత్న ప్ర... కర్, డా.వర ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధి...

## ప్రథమ చికిత్సలో విద్యార్థులకు అవగాహన

చార్మినార్, మే 12 : విద్యార్థులతో పాటు ఇతర అంశాల్లోనూ విద్యార్థులు ముందంజలో నిలుస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ విద్యార్థులకు సూచించారు. గురువారం ప్రభుత్వ సిటీ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు అత్యవసర సమయాల్లో అందించే ప్రథమ చికిత్సపై అవగాహన, శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆపద సమయాల్లో, ప్రమాదం సంభవించినప్పుడు, అత్యవసర సమయాల్లో బాధితులకు ఎలాంటి చికిత్స, ఉపశమనాలను అందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాణ నష్టాన్ని నివారించడానికి ఎలాంటి పద్ధతులను పాటించాలనే అంశాలపై ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వల్ల వారిలో సేవా దృక్పథంతో పాటు తోటి వారికి సాయం చేయాలనే భావన కలుగుతుందని ప్రిన్సిపాల్ బాలభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్‌దత్ శుక్లా, రత్నప్రభాకర్, వరప్రసాద్, నాగరాజు, జయకాగడ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ధన్వంతరి ట్రస్ట్ నిర్వాహకులు




సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

## ప్రథమ చికిత్సపై అవగాహన

**దిశ, చార్మినార్ :** ప్రభుత్వ సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ధన్వంతరి చారిటీ ట్రస్ట్ సౌజన్యంతో ప్రథమ చికిత్సపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతలో సేవాదృక్పథం, సామాజిక బాధ్యత అలవడుతాయన్నారు. ట్రస్టుకు చెందిన నిష్ణాతులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డా.రత్న ప్రభాకర్, డా.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.నాగ...

## ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన



శిక్షణ పొందిన వారికి ధృవపత్రాలు అందజేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ విప్లవ్ దత్ శుక్లా

**చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్, గ్రీన్ కమిటీ, వృక్షశాస్త్ర విభాగం ధన్వంతరి చారిటీ ట్రస్టు సహకారంతో గురువారం ప్రభుత్వ సిటీ కళాశాలలో ప్రథమ చికిత్సపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 60 మంది వాలంటీర్లు విద్యార్థులకు ప్రథమ చికిత్స విధానం, అత్యవసర, ఆపద సమయంలో, ప్రమాదం జరిగినప్పుడు, గాయాలకు అయినప్పుడు, రక్తస్రావం, గుండెనొప్పి, వడదెబ్బ, ఎముకలు విరిగిన సమయంలో ఎలా ప్రథమ చికిత్స చేయాలి... ప్రమాద, ప్రాణనష్టం నుంచి ఎలా రక్షించాలి అనే విషయాలపై శిక్షణ ఇచ్చి వారికి ధృవపత్రాలను అందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి.నాగరాజు, జయ కాగడా, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, గ్రీన్ కమిటీ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ధన్వంతరి చారిటీ ట్రస్టు, ఎన్ఎస్ఎస్ వారిని అభినందించారు.

సాక్షి హైదరాబాద్ Fri, 13 May 2022 https://epaper.sakshi